

ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరగాలి

మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
సోమవారం | 13 మే, 2024 | పేజీలు : 2

# పోలింగ్ కేంద్రాలకు తరలిన సిబ్బంది



## డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలించిన పార్లమెంట్ ఎన్నికల అబ్జర్వర్ సూర్యవంశీ

## యూత్ మోడల్ పోలింగ్ స్టేషన్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ప్రజాపక్షం/కోదాడ :** పార్లమెంట్ ఎన్నికల సమరానికి ఎన్నికల సిబ్బంది కదంతొక్కింది.కోదాడ అసెంబ్లీ నియోజకవర్గం లోని 296 పోలింగ్ కేంద్రాలకు కేంద్రానికి నలుగురు చొప్పున సిబ్బంది బృందాలు ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం నుండి తరలివెళ్లాయి.25 సెక్టార్‌లలో ఆర్టీసీ బస్సుల ద్వారా పోలింగ్ సిబ్బందిని భారీ బందోస్తు నడుమ తరలించారు. 296 మంది ప్రొసీడింగ్ అధికారులు, 296 మంది సహాయ ప్రోసిడింగ్ అధికారులు, 592 మంది ఓపివోలు వీటితో పాటు రిజర్వులో 60 మంది పివోలు 60 మంది, ఏపివోలు 120 మంది ఓపివోలతో పాటు వందమందికి పైగా మైక్రో అబ్జర్వర్లతో పాటు ప్రతి బూత్‌కు ఇద్దరు చొప్పున పోలీసులు తరలివెళ్లారు. కోదాడ ఆర్డీవో సిహెచ్ సూర్యనారాయణ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో ఎన్నికల సిబ్బందికి అన్ని ఏర్పాట్లు చేశారు. సమర్ధవంతంగా పనిచేయడంతో పాటు నాలుగు గంటలలోపే బస్సులన్ని ఆయా రూట్లలో సిబ్బందితో తరలివెళ్లాయి. వర్షం వచ్చినప్పటికి ఎటువంటి అంతరాయం లేకుండా ఎన్నికల ఏర్పాట్లు నిర్వహించారు. ఎన్నికల సిబ్బంది సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల అబ్జర్వర్ మాణిక్యరావు మనోజ్‌కుమార్ సూర్యవంశీ , జిల్లా కలెక్టర్ ఆకస్మీకంగా తనిఖీ చేశారు. సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు.

### ఆకట్టుకున్న యూత్ మోడల్ పోలింగ్‌స్టేషన్

యువ ఓటర్లను చైతన్యపరిచేందుకు ఎలక్షన్ కమిషన్ ప్రతి నియోజకవర్గంలో ఒక యూత్ మోడల్ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ఇందులో భాగంగా పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో ఎస్ఆర్ఎమ్ స్కూల్లో యూత్ మోడల్ పోలింగ్ స్టేషన్‌ను స్ధానిక ఎన్నికల అధికారులు ఏర్పాటు చేశారు. యూత్ మోడల్ పోలింగ్‌స్టేషన్‌ను పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు మనోజ్‌కుమార్ మాణిక్యరావు సూర్యవంశీ, జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు, ఎస్పీ రాహుల్‌హెగ్డే పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.మోడల్ పోలింగ్ స్టేషన్ ముస్తాబును కోదాడ ఆర్డీవోను అభినందించారు. వీటితో పాటు మహిళా ఓటర్లను చైతన్యపరిచేందుకు చిలుకూరులో, వికలాంగులను చైతన్యపరిచేందుకు అనంతగరి మండలం శాంతినగర్‌లో ప్రత్యేక పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.పోలింగ్ ప్రక్రియను ప్రారంభించేందుకు ఎన్నికల సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల్లో పోలింగ్ బూత్‌లకు చేరుకుని ముమ్మర ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు.

## ఓట్ల లెక్కింపు కేంద్రం తనిఖీ



**ప్రజాపక్షం/నల్లగొండ :** నల్లగొండ పట్టణ సమీపంలోని అనిశెట్టి దుప్పలపల్లి వద్ద ఉన్న గోదాములో పార్లమెంటు ఎన్నికల ఓట్ల లెక్కింపుకై ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దాసరి చందన ఆదివారం తనిఖీ చేశారు. ఓట్ల లెక్కింపుకు ఏర్పాటు చేసే ,బ్యారీకేడింగ్, ఏజెంట్లు బ్యారేడింగ్, భద్రత, తదితరాలను పరిశీలించారు.అంతేకాక ఓట్ల లెక్కింపుకు రెండు రోజుల ముందు నుండి కేంద్ర ఎన్నికల సంఘం పరి శీలకులు, రిటర్నింగ్ అధికారితో పాటు, సహాయ రిటర్నింగ్ అధికారులు అందరూ అక్కడే బస చేసేందుకు వసతి చూడాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి డి రాజ్యలక్ష్మి, డిఆర్‌డిఏ నాగిరెడ్డి, ఆర్‌డిఓ రవికుమార్,పంచాయతీ రాజ్ ఈఈ భూమన్న తదితరులు ఉన్నారు.

# 3500 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు

## జిల్లా ఎస్‌పి రాహుల్ హెగ్డే

**ప్రజా పక్షం/సూర్యాపేట ప్రతినిధి :** ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన భద్రత ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్‌పి రాహుల్ హెగ్డే తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. 3500 మంది పోలీస్ సిబ్బంది ఎన్నికల బందోబస్తు కోసం విధులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లా పోలీస్ సిబ్బంది 1100 మందితో పాటు తమిళనాడు హోంగార్డులు, అరుణచల్ ప్రదేశ్ పోలీస్, ఆరు కంపెనీల కేంద్ర సాయుధ బలగాలతో పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉందని, ఐదుగురు కంటే ఎక్కువ మంది గుంపులు గుంపులుగా ఉండవద్దని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ఆంక్షలు అమలులో ఉన్నట్లు తెలిపారు. సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలు 190 ఉన్నాయని, వాటి పరిధిలో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాలు, కార్డెన్ అండ్ సర్చ్ నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల పరిధిలో ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాల్లో 100 రూట్ మొబైల్స్ విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. 153 మంది లైసెన్స్ ఆయుధాలను డిపాజిట్ చేశామని, ట్రబుల్ మ్యాంగర్స్, ఎన్నికల కేసుల్లో ఉన్న వారిని 1991 మందిని బైండోవర్ చేసినట్లు చెప్పారు. గత ఎన్నికల సమయంలో చేసిన 1356 మంది బైండోవర్ కొనసాగుతుందని పేర్కొన్నారు.



# భువనగిరిలో పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

మొత్తం 18,08,585 మంది ఓటర్లు
39 మంది అభ్యర్థులు
2141 పోలింగ్ కేంద్రాలు



మెయిన్‌లో...

# పట్టభద్రుల పోరుకు ఉపసంహారణ నేడే

**ప్రజాపక్షం/నల్లగొండః** నల్లగొండ,ఖమ్మం,వరంగల్ శాసన మండలి ఉప ఎన్నికకు ఈ నెల 2 నుండి 9 వరకు నామినేషన్ స్వీకరణ జరిగింది. ఇప్పటికే అభ్యర్థుల నామినేషన్ పరిశీలన షూట్‌ని చేయగా 69 మంది అభ్యర్థులు 117 సెట్లు నామినేషన్ పత్రాలు సమర్పించగా వాటిని పరిశీలించగా 6 నామినేషన్లు తిరస్కరణకు గురికాగా 63 నామినేషన్లు చెల్లుబాటు కావడం జరిగింది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ నుంచి తీన్మార్ మల్లన్న అభ్యర్థిగా, బిఆర్ఎస్ నుంచి రాకేష్, బిజెపి నుంచి ప్రేమేందర్‌రెడ్డిలు తమ నామినేషన్లు దాఖలు చేయగా మిగతా అభ్యర్థులంతా స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేశారు. 13న పార్లమెంటు ఎన్నికలు ఉన్నప్పటికీ నామినేషన్ల ఉపసంహరణకు స్వతంత్ర అభ్యర్థులను ఉపసంహరించుకునే విధంగా రాజకీయ పార్టీలు ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం.

# 54 బూత్‌లు, 47,502 మంది ఓటర్లు

**ప్రజాపక్షం/చిట్యాలః** పార్లమెంట్ ఎన్నికల కోసం ఎన్నికల అధికారులు పూర్తి ఏర్పాట్లు చేశారు. పోలింగ్ కేంద్రాలలో విధులు నిర్వహించాల్సిన అధికారులు పోలింగ్ కేంద్రాలకు ఆదివారం వరకు చేరుకుని తమ ఏర్పాట్లను చేసుకున్నారు. వేసవికాలం ఎండను దృష్టిలో పెట్టుకుని పోలింగ్ ఉదయం 7 నుండి 6 గంటల వరకు కొనసాగనుంది. ఎన్నికలు, పోలీస్ యంత్రాంగం ఎన్నికలు సాఫీగా జరిగేలా ఏర్పాట్లను చేశారు. ఓటర్లకు పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు.

# రైలు నుంచి జారిపడి వ్యక్తికి తీవ్ర గాయాలు



**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలు నుంచి జారిపడి గుర్తు తెలియని యువకుడికి తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. ఏపీలో జరగనున్న ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు యువకుడు జనరల్ బోగీలో ప్రయాణిస్తున్నాడు. మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌కు రాగానే ఒక్కసారిగా రైలు నుంచి జారిపడి ప్లాట్‌ఫామ్ మధ్యలో ఇరుక్కుపోయాడు. దీంతో రెండు కాళ్లు తెగి తీవ్ర గాయాల పాలయ్యాడు. తీవ్ర రక్తస్రావం కావడంతో యువకుడు అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. రైల్వే పోలీసులు 108లో యువకుడిని మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# కంట్రోల్ రూమ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట :** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎలక్షన్ సెల్, సోషల్ మీడియా మానిటరింగ్ యూనిట్, పోలీస్ కంట్రోల్ రూం, సిసిటీవి కమాండ్ అండ్ కంట్రోల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్‌పి రాహుల్ హెగ్డే అన్నారు. ఆదివారం సిసిటివి కమాండ్ కంట్రోల్ రూంను ఆయన పరిశీలించి మాట్లాడారు. మానిటరింగ్ చేసే సిబ్బంది అప్రమత్తతో పని చేయాలన్నారు. విధి నిర్వహణలో డ్యూటి పాయింట్స్ లో ఉన్న సిబ్బందిని ఎప్పటికప్పుడు అక్రమత్తం చేయాలన్నారు. సిసిటివిలు, వెబ్ కెమెరాల ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలని, వాటి స్థితిగతులు నమోదు చేయాలని సూచించారు.

# ప్రతి పోలింగ్ బూత్‌లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** నల్లగొండ పార్లమెంట్ ఎన్నికలల్లో భాగంగా హుజూర్‌నగర్ అసెంబ్లీ సెగ్మెంట్ 13 పరిధిలో సర్వం సిద్ధం చేసినట్లు ఆర్డీవో శ్రీనివాసులు తెలిపారు.ఆదివారం పట్టణంలోని మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో ఆయన మాట్లాడుతూ సెగ్మెంట్ 13 పరిధిలో మొత్తం 308 పోలింగ్ బూత్‌లను అవి కవర్ అయ్యేలా 177 పోలింగ్ లొకేషన్స్ ఏర్పాటు చేశామన్నారు. 45 సమస్యాత్మక పోలింగ్ బూత్‌లను గుర్తించామని, 29 రూట్స్ ఏర్పాటు చేశామని రూట్ల కోసం 29 మంది సెక్టార్ ఆఫీసర్స్,రూట్ ఆఫీసర్స్, పోలీస్ రూట్ ఆఫీసర్స్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. అసెంబ్లీ సెగ్మెంట్ 13 పరిధిలో 308 మంది పోలింగ్ అధికారులు, రిజర్వులో 50 మంది, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్స్ 308 మంది, రిజర్వులో 50 మంది, అదర్ పోలింగ్ ఆఫీసర్స్ కింద 616 మందిని, రిజర్వులో 100మందిని ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పోలింగ్ బూత్‌లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. మొత్తం 678 మంది పోలీసులు వారిలో అడిషనల్ ఎస్పీ ఒకరు, డియస్పీ ఒకరు,ఇద్దరు సిఐలు,7 సబ్ ఇన్స్‌పెక్టర్లు, 6 ఏఎస్‌ఐలతో పాటు ప్రత్యేక దళాలకు సంబంధించిన పోలీస్ సిబ్బంది ఎన్నికల విధులలో పాలు పంచుకుంటున్నట్లు తెలిపారు. వీరుకాక ఈవిఎంలలో ఇబ్బందులను తొలగించేందుకు ఇద్దరు ఈవిఎం ఇంజనీర్ల బృందాలు కూడా అందుబాటులో ఉంటాయన్నారు. ఎటువంటి అవాంతరాలు ఏర్పడిన ఎదుర్కొనేందుకు క్విక్ రియాక్షన్ టీమ్స్ తిరుగుతుంటాయని తెలిపారు. వీటితో పాటు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో మహిళలు నిర్వహించే 5 ప్రత్యేక పోలింగ్ కేంద్రాలను, దివ్యాంగుల కోసం ఒక పోలింగ్ కేంద్రాన్ని , ఐదు మోడల్ పోలింగ్ కేంద్రాలను, ఒక యూత్ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పార్లమెంట్ ఎన్నికల అబ్జర్వర్ సూర్యవంశీ పరిశీలించారు.

# ఎన్నికల సామాగ్రితో తరలిన సిబ్బంది



**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** ఈనెల 13న నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో పోలింగ్ నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు, సిబ్బంది 264 పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రితో ఆదివారం మధ్యాహ్నం నుంచి తరలివెళ్లారు. మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణి స్వీకరణ కేంద్రానికి ఉదయం నుంచే ఎన్నికల పీవోలు, ఏపీవోలు రావడం జరిగింది. వచ్చిన సుమారు 1250 మంది ఆర్‌వో శ్రీనివాస్‌రావుకు జాయినింగ్ రిపోర్ట్ అందచేశార. అనంతరం పోలింగ్ కేంద్రాల సిబ్బందికి ఈవీఎంలు, వీవీప్యాట్‌లు, ఇతర సామాగ్రిని అందచేశారు. వారు సామాగ్రిని పరిశీలించి పనిచేస్తున్నాయా, సమస్యలు ఉంటే ఫిర్యాదు చేసే అవకాశం ఇచ్చారు. సామాగ్రి తీసుకున్న సిబ్బంది బస్సుకు ఆర్డీవో శ్రీనివాస్‌రావు, ఏఎస్పీ రమేష్, డీఎస్పీ రాజశేఖర్ రాజులు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్లు హరిబాబు, జవహర్, శ్రీనివాస్‌శర్మ, ఎంఈవో బాలాజీనాయక్, మాస్టర్ ట్రైనర్ బాలు, కోటయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** నేడు జరగనున్న పార్లమెంట్ ఎన్నికలకు మండల వ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు స్వేచ్ఛగా ఓట్లు వేసెందుంకు అధికారులు సర్వం సిద్ధం చేసారు. ఆదివారం ఎన్నికల సిబ్బంది జిల్లా కేంద్రాల నుంచి ఎన్నికల సామాగ్రితో సాయంత్రానికే పోలింగ్ స్టేషన్ లకు చేరుకున్నారు. ఆయా పోలింగ్ బూతుల్లో యంత్రాలను సర్దుకొని ఓటర్లకు సిద్దంగా ఉంచారు. ఎలక్షన్ అధికారులు అన్ని ఏర్పాట్లను పరిశీలించారు.మండల వ్యాప్తంగా 50 పోలింగ్ స్టేషన్ లలో 21528 పురుషులు,21741 మహిళలు మొత్తం 43269 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.పోలింగ్ స్టేషన్ల వద్ద స్వాగత తోరణాలు కట్టారు. అసిస్టెంట్ ఎలక్టోరల్ రిటర్నింగ్ అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఆర్ ఐ వెంకట్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.వీరారెడ్డి ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పోలీసు అధికారులు తెలిపారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకొని రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఉదయం గం.7ల నుంచి సాయంత్రం గం.5ల వరకు ఓటింగ్ కొనసాగనుంది.

# రోడ్డు ప్రమాదంలో హెడ్ కానిస్టేబుల్ మృతి



**ప్రజాపక్షం/నందికొండ :** పోలీస్ శాఖలో విషాదం చోటు చేసుకుంది. రోడ్డు ప్రమాదంలో నందికొండ మున్సిపాలిటీకి చెందిన మరియదాసు అనే హెడ్ కానిస్టేబుల్ దుర్మరణం చెందాడు. సాగర్ పోలీస్ స్టేషన్లో కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహించిన మరియదాసు అంగడి పేట పోలీస్ బదిలీపై వెళ్ళాడు.శనివారం రాత్రి అంగడిపేట వద్ద రోడ్డు పై విధులు నిర్వహిస్తున్న సమయంలో లారి అతని మీద నుంచి దూసుకుని పోవటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అయితే హెడ్ కానిస్టేబుల్ మరియదాసు అంత్య క్రియలు ఆదివారం సాయంత్రం పైలాన్ కాలనీ స్మశాన వాటికలో పూర్తైయ్యాయి. విధి నిర్వహణలో మరణించిన అతని అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో అధికారుల ఆచరణలతో నిర్వహించాల్సి ఉండగా ఎన్నికల సందర్భంగా అధికారుల అందుబాటులో లేకపోవడంతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల ప్రకారంతో అంత్యక్రియ నిర్వహించారు.ఈ అంత్యక్రియలలో టీపీసీసీ సెక్రెటరీ కర్నాటి లింగారెడ్డి, స్థానిక ఎస్సై సంపత్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ మందారఘువీర్, కాంగ్రెస్ నాయకులు,మద్దుకూరి రాంబాబు, పయర్థ బాబురావు,గుంటి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## ప్రజల మనిషి కామ్రేడ్ అంజయ్య..

చెరుపల్లి సీతారాములు,సిపిఎం కెంద్ర కమిటీ సభ్యులు

ప్రజాపక్షం/చౌటుప్పల్... వ్యవసాయ కార్మికుల సమస్యలపై తుది శ్వాస వరకు ఉద్యమించిన కామ్రేడ్ రోడ్డ అంజయ్య ప్రజల మనిషిగా పని చేశారని సిపిఎం కెంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సితారాములు అన్నారు. చౌటుప్పల్ సిపిఎం కార్యాలయంలో అంజయ్య రెండో వర్ధంతి నిర్వహించారు. అంజయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళార్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి నుండి మరణించే వరకు ఎర్రజెండా నీడలో అంజయ్య పోరాటాలు చేశారని తెలిపారు. నిబద్ధత కలిగిన కమ్యూనిస్టుగా ప్రజాపోరాటాలు నిర్వహించారని కొనియాడారు. అంజయ్య ఆశయాలను కోనసాగించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# ప్రజలకు మేలు చేసేది కాంగ్రెస్సే

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** ప్రజలు మేలు చేసేది కాంగ్రెస్సేనని మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి అన్నారు. ఆదివారం 23వ వార్డు కౌన్సిలర్ జక్కుల వీరయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తన్నీరు మల్లి ఖార్జున్‌రావు,మాజీ మున్సిపల్ చైర్మన్ జక్కుల వెంకయ్య, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జక్కుల మల్లయ్య పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**ప్రజాపక్షం/చివ్వేంల :** మండల పరిధిలోని గాయంవారిగూడెం గ్రామపంచాయతీలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు జెర్రిపోతుల కృష్ణయ్యగౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం భారాస నుండి పలువురు నేతలు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐసిసి సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే తన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి చింతమళ్ల రమేష్,సూర్యాపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ధారవత్ వీరన్ననాయక్, సీనియర్ నాయకులు కలకోట్ల సంజీవ, ధారవత్ భీక్యా సైదులు, కుంచం రాములు,నామ శేఖర్, వరప్రసాద్, మోహన్, ఎన్ఎస్‌యూ మండల అధ్యక్షుడు దేవరకొండ సాయికృష్ణ, పార్టీలో చేరిన వారిలో భారాస నాయకులు ధారవత్ మల్సూర్, భారాస యూత్ అధ్యక్షుడు రెవిడాల సతీష్, నాయకులు కుంచం రవి, కలకోట్ల శంకర్, రమేష్, ధారవత్ శ్రీను, సుమన్ పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన సంఘటన ఎర్రంబెల్లి గ్రామ శివారులో ఆదివారం వెలుగులోకి వచ్చింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుర్తు తెలియని మగ వ్యక్తి భువనగిరి మండలం ఎర్రంబెల్లి గ్రామ శివారులో ఉన్న నారగుట్ట పై మృతిచెంది ఉన్నారు. అటుగా వెళ్తున్న గొర్రెల కాపరులు మృతదేహాన్ని చూసి వెంటనే పోలీసులకు సమాచారం అందజేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆదారాలు సేకరించారు. మృతిచెందిన వ్యక్తి మతిస్థిమితం కోల్పోయి ఇక్కడకు వచ్చి చినిపోయి ఉండవచ్చని బావిస్తున్నారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై వి.సంతోష్ కుమార్ తెలిపారు. మృతదేహాన్ని ఎవరైనా గుర్తుపట్టినట్లైతే రూరల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సెల్ నెం.8712662472 కి సమాచారం అందించాలన్నారు.

# రోడ్డు ప్రమదంలో వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రచారం దామరచర్ల మండలం నర్సాపురం గ్రామానికి చెందిన మాలోతు వాగ్య (40) కిరాణ దుకాణం నిర్వహిస్తున్నాడు. కిరాణ సామాను కొనుగోలు చేసేందుకు మిర్యాలగూడకు మోటార్‌సైకిల్‌పై వస్తుండగా గూడూరు గ్రామం వద్ద గుర్తు తెలియని వాహనం వెనుక నుంచి ఢీకొనడంతో తలకు తీవ్ర గాయాలు అయి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. భార్య లలిత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు.

# మృతురాలి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** మండలంలోని అన్నారం గ్రామ మాజీ సర్పంచ్ అంబటి వీరారెడ్డి తల్లి అంబటి లింగమ్మ ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డిలు ఆదివారం లింగమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.